జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం | 28 | నవంబర్ | 2024 ◆ పేజీలు : 6

# ఎంఈవో లు రోజుకో పాఠశాల సందర్శించాలి

### విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలి

### కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజాజ్యోతి )**

తమ మండలంలోని రోజుకో పాఠశాల సందర్శిస్తూ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. ఎంఈఓలకు సూచించారు. బుధవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని మండలాల ఎంఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండేటప్పుడు కార్మికులు.. అన్ని జాగ్రత్తలు తీసుకునేలా చూడాలన్నారు. సరుకుల నిల్వ గది, రికార్డులు పరిశీలించి

మిగతా 2 లో...

# పెండింగ్ సాగు నీటి...

# ప్రాజెక్ట్ లపై ప్రత్యేక దృష్టి

**వీడియో కాన్ఫరెన్స్ లో భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష**

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజాజ్యోతి )**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని పెండింగ్ ప్రాజెక్టుల విషయమై ప్రత్యేకంగా దృష్టి సారించామని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని నీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పెండింగ్ ప్రాజెక్టులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చెల్లింపులు తదితర అంశాలపై రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆయా శాఖల ఉన్నతాధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీసీకి మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల భూ సేకరణ విషయమే ఎలాంటి ఇబ్బంది ఎదురైనా

మిగతా 2 లో...



## విజయ సంకల్ప మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

5 లో..

## ఫోర్జరీ ఆధార్ కార్డుతో భూమి రిజిస్ట్రేషన్

6 లో..

# సమన్వయంతో అధికారులు పని చేయాలి

### కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

**కరీంనగర్ క్రైం, నవంబర్ 27, ప్రజాజ్యోతి**

సమన్వయంతో అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అన్నారు, కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు భద్రత చర్యలపై, సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరు, కూడళ్ల వద్ద సిగ్నల్స్ ఏర్పాటు కొరకై కరీంనగర్ మున్సిపల్ కమీషనర్ చాహత్ బాజ్పాయ్, మున్సిపల్ శాఖతో పాటు, ఆర్ అండ్ బి , హెచ్.కె.ఆర్, ట్రాన్స్పోర్ట్ శాఖ , ఆర్ టి సి , స్మార్ట్ సిటీకి చెందిన ఎం. ఎస్. ఐ. సంస్థల శాఖల

మిగతా 2 లో...



## ఎంఈవో లు రోజుకో పాఠశాల సందర్శించాలి



(మొదటి పేజీ తరువాయి...)

నాణ్యత పాటిస్తున్నారో.. లేదో చూడాలన్నారు. విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం చేసి ఏవైనా సమస్యలు ఉంటే తెలుసుకోవాలన్నారు. వీలైతే విద్యార్థుల తల్లిదండ్రులను కూడా పాఠశాలకు రప్పించి వారి సమక్షంలో భోజనం చేయాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడొద్దని.. మెనూ పాటించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాల వినియోగం, ఈవ్ టీజింగ్ కు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులకు సెల్ ఫోన్ అనుమతించొద్దన్నారు. విద్యార్థులు అస్వస్థతకు గురైతే ఆర్ఎంపీల వద్దకు వెళ్లకుండా పీహెచ్ సీ వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. ఉపాధ్యాయులు.. పాఠాలతోపాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించేలా చర్యలు చేపట్టాలని ఎంఈఓలకు సూచించారు. హాస్టల నిర్వహణపై కూడా శ్రద్ధ వహించాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తనను సంప్రదించాలని సూచించారు. డీఈఓ జనార్దన్ రావు, వివిధ మండలాల ఎంఈఓ లు పాల్గొన్నారు.

## సమన్వయంతో అధికారులు పని చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులతో సీపీ సమన్వయ సమావేశం నిర్వహించారు, కరీంనగర్ లోని ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలన్నారు. సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. యూ టర్న్ ల వద్ద బ్లింకింగ్ సోలార్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. ఫుట్ పాత్ ల ఆక్రమణ తొలగింపు, పార్కింగ్ స్థలాల గుర్తించి కేటాయించడం, కూరగాయల, పండ్ల మార్కెట్ ను వేరే చోటుకు మార్చడం యూటర్న్ ల ఏర్పాటు అవసరమైన చోట్ల జీబ్రా లైన్స్, స్టాప్ మార్కింగ్స్ ఏర్పాటు వంటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ని కోరారు. స్థానిక బస్ స్టాండ్ ఇన్ గేట్ వద్ద గల కార్గో ఆఫీస్ వలన వాహనాలు అధిక సంఖ్యలో ఆగి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నందున ఆఫీసును బస్ స్టాండ్ ఆవరణలో రోడ్డు కి కొంత లోపల వైపు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని బస్ స్టాండ్ లో గల సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లు స్వామి, మాధవి, లచ్చిరెడ్డి డి ఈ ఈ మున్సిపల్ బి మధు ఏఈఈ (ఆర్ అండ్ బి), సురేష్ ఆర్ టి సి ఏటిఎం, సందీప్ స్మార్ట్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రతినిధి, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లపై ప్రత్యేక దృష్టి..

(మొదటి పేజీ తరువాయి...)

తమను సంప్రదించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేక అధికారులను నియమించామని స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లాలోని చిన్న కాళేశ్వరం, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఇచ్చిన మాట ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పెండింగ్ సాగు నీటి ప్రాజెక్ట్ లను ఏడాదిలోగా పనులు పూర్తి చేస్తామని ప్రకటించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పరిధిలోని ప్యాకేజ్ – 9,10,11, 12 మిగితా పని పూర్తి చేసేందుకు కావలిసిన నిధులు మంజూరు చేస్తామని వెల్లడించారు. ధాన్యం సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని, డాటా ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల బ్యాంక్ ఖాతాలో రెండు రోజుల్లో డబ్బులు పడేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర అవసరాల మేరకు సన్న రకం ధాన్యం సేకరణ పకడ్బందీగా చేయాలని రైతుల ఖాతాల్లో రూపాయాలు 500 బోనస్ పడేలా ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ హాస్టల్ లకు, రెసిడెన్షియల్ పాఠశాలలు, చౌక ధరల దుకాణాలకు సన్న రకం బియ్యం అందిస్తామని చెప్పడం జరిగిందని, అందుకు గాను 36 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం అవసరం ఉంటుందని, ధాన్యం సేకరణ తక్కువ కాకుండా చూడాలని సూచించారు. సన్న వడ్లు ఎక్కువ మొత్తంలో కొనుగోలు కేంద్రాలకు వస్తున్నందున కొనుగోళ్లపై దృష్టి పెట్టాలని అన్నారు.

### 84% చెల్లింపులు పూర్తి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ కు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ధాన్యం కొనుగోలు గురించి మంత్రికి వివరించారు. కరీంనగర్ జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు 53,512 మెట్రిక్ టన్నుల సన్న రకాలు, 1,23,208 మెట్రిక్ టన్నుల దొడ్డు ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. మొత్తం 1,76,720 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు సుమారు 345 కోట్ల రూపాయలు చెల్లించినట్లు తెలిపారు. మొత్తంగా 84 శాతం చెల్లింపులు పూర్తయ్యాయని, త్వరలోనే మిగతావి చెల్లిస్తామని అన్నారు. సన్న రకాల రైతులకు 11.18 కోట్ల రూపాయల బోనస్ చెల్లించామని తెలిపారు. గత మూడు రోజుల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ మొత్తంలో సన్నవడ్లు వస్తున్నాయని, నూరు శాతం కొనుగోలు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, జిల్లా మేనేజర్ రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి విజయభాగ్యలక్షి, డిఆర్డిఓ శ్రీధర్ హాజరయ్యారు.

## కోరపల్లి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన అధికారులు

### మధ్యాహ్న భోజన నిర్వాహకుల పనితీరుపై విచారణ



**జమ్మికుంట, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**

జమ్మికుంట మండలంలోని కొరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల లో మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు పై వచ్చిన ఫిర్యాదు పై బుధవారం రోజు ఏపీఎం (సెర్ప్) తో కలిసి పాఠశాల లో విచారణ చేపట్టిన ఎంపీడీవో భీమేష్. విచారణ లో వచ్చిన అంశాలపై నిర్వాహకురాలు మంగళవారం ఆరోగ్యం సరిగా లేనందున వాళ్ళ కుటుంబ సభ్యులచే వంట చేయించడం జరిగినదని ఇటువంటి తప్పిదం జరగకుండా చూస్తామని తెలిపారు.. వారం రోజులు గ్రామ సంఘం చే ప్రతి రోజు పిల్లలకు వడ్డించే ఆహారాన్ని తనిఖీ చేయమని సూచించినట్లు తెలిపారు. ఏ విధమైన లోపాలు ఉన్న వెంటనే గ్రామ సంఘం చే మరొక గ్రూప్ నీ ప్రతిపాదించి మధ్యాహ్న భోజన పనిని అప్పగించ వలసినదిగా గ్రామ సంఘం నకు చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పంచాయితీ ప్రత్యేక అధికారి ఎంఏఓ పంచాయితీ సెక్రటరీ, గ్రామ సంఘం అధ్యక్షురాలు, వివో ఏ తదితరులు పాల్గొన్నారు.

## కేరళ రాష్ట్రం చేరుకున్న కరీంనగర్ పాదయాత్ర బృందం



**కరీంనగర్, నవంబర్ 27, (ప్రజాజ్యోతి)**

కరీంనగర్ నుండి శబరిమలై మహాపాదయాత్ర లో భాగంగా గడప నాగరాజు గురుస్వామి ఆధ్వర్యంలో 44 రోజులుగా పాదయాత్ర నిర్వహిస్తూ కేరళ రాష్ట్రం చేరుకున్న కరీంనగర్, వేములవాడ, జగిత్యాల్, మంచిర్యాల్, సిద్దిపేట్, మహబూబ్నగర్, మంథిని, జడ్చర్ల, రేపాకకు చెందిన 145 మంది స్వాములు గురుస్వాములతో మహాపాదయాత్రలో పాల్గొన్నవారు డి సంపత్ గురుస్వామి, తిరునగర్ శ్రీకాంత్ గురుస్వామి, ముఖేష్ గురుస్వామి, కల్కి గురుస్వామి, మాధవ గురుస్వామి, మధుసూదన్ రెడ్డి గురుస్వామి, దుర్గారెడ్డి గురుస్వామి, రవి గురుస్వామి, లడ్డు గురుస్వామి, సంతోష్ స్వామి, సుమన్ స్వామి కన్నా స్వామి రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫర్టిలైజర్ కార్యవర్గ కమిటీ ఎన్నికైన డీలర్స్

### ప్రైవేట్ అగ్రికల్చర్ ఎంప్లాయిస్ ఆధ్వర్యంలో ఘనసన్మానం

**జమ్మికుంట, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**



కరీంనగర్ జిల్లా ఫర్టిలైజర్ డీలర్స్ కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం పట్టణంలోని అవోప భవనంలో నిర్వహించి కరీంనగర్ జిల్లా ఫర్టిలైజర్ డీలర్స్ జిల్లా కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది అందులో భాగంగా జమ్మికుంట పట్టణానికి చెందిన ఫర్టిలైజర్ డీలర్స్ కార్యవర్గం నుండి రాఘవేంద్ర ఫర్టిలైజర్ యజమాని గజవెల్లి మధు ను జిల్లా ఉపాధ్యక్షులుగా, పట్టణంలోని సాగర్ ఫెర్టిలైజర్ యజమాని దోమకుంట్ల రవి ని జిల్లా జాయింట్ సెక్రెటరీ గా ఎన్నికైన సందర్భంగా బుధవారం స్థానిక జమ్మికుంట పట్టణంలోని ఫర్టిలైజర్ షాప్స్ లైన్ లో జమ్మికుంట మండలం అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నికైన డీలర్లకు కు శాలువా కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట మండలం అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట ఫర్టిలైజర్ కార్యవర్గ కమిటీ నుండి కరీంనగర్ జిల్లా ఫెర్టిలైజర్ కార్యవర్గ కమిటీకి ఎన్నికైనందుకు ఆనందం తెలియజేస్తూ ఇంకా భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు పొందాలని మనస్పూర్తిగా కోరుకుంటు రైతులకు మీ వంతు సేవలందించాలని చెప్పడం జరింగిందన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండలం అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు పాల్గొనడం జరిగింది..

# సెల్ ఫోన్ దొంగతనం జరిగితే వెంటనే ఫిర్యాదు చేయాలి

**– 50 సెల్ ఫోన్లు అప్పగింత**

**– హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి**




*హుజురాబాద్, నవంబర్ 27, ప్రజాజ్యోతి:*

హుజురాబాద్ డివిజన్ పరిధిలో గత కొంతకాలంగా సెల్ ఫోన్ పోగొట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం (సి ఈ ఐ ఆర్) లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సుమారు 50 ఫోన్లు కనిపెట్టి బుధవారం హుజురాబాద్ ఏసీపీ కార్యాలయంలో ఫోన్లు తిరిగి బాధితులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ... సెల్ ఫోన్ పోయిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు. సెల్ ఫోన్ లో ముఖ్యమైన డాటా ను చాలా జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే సీఈ ఐఆర్ వెబ్ సైట్ లో బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ ఐఎంఈఐ నెంబర్ తో పాటు మిగతా వివరాలను పొందుపరిచితే పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న సెల్ ఫోన్లను కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు తమ ఫోన్ లో ఆంటీ తెఫ్ట్ అనే సెట్టింగ్ ను ఆన్ చేయడం ద్వారా మొబైల్ ఫోన్ పోతే మా సెల్ ఫోన్ ఆన్ అయిన వెంటనే లొకేషన్ వస్తుందని తెలిపారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ... ఇంత పెద్ద మొత్తంలో పోగొట్టుకున్న సెల్ ఫోన్లు కనిపెట్టి అందించడం అభినందనీయమని అన్నారు. పోలీసులు తమ విలువైన సమయాన్ని ప్రజా శ్రేయస్సు కోసం వినియోగించి తమకు ఫోన్లు తిరిగి ఇప్పించినందుకు సంతోషంగా ఉందన్నారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులంతా పోలీసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐలు తిరుమల గౌడ్, పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐలు వరగంటి రవి, కిషోర్, ఎస్సైలు తోట తిరుపతి, ఎన్. రాజకుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక పునరుద్ధరీకరణ



*సుల్తానాబాద్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):*

సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల గ్రామానికి చెందిన స్మశాన వాటిక, పాలకుల నిర్లక్ష్యం కారణంగా కలుపు మొక్కలు, గడ్డి విపరీతంగా పెరిగి తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో ఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్, క్లబ్ అధ్యక్షుడు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా చీఫ్ కో ఆర్డినేటర్ వలస నీలయ్య లు మాట్లాడుతూ, స్మశాన వాటికలో పేరుకుపోయిన గడ్డి, పిచ్చి మొక్కలు, తుమ్మ చెట్లను, తుంగను ఎర్రబెల్లి సుదీర్ రావు సహకారంతో జెసిబి సహాయంతో శుద్ధి చేయడం జరిగిందని, ప్రజల సౌకర్యార్థం వాటర్ సప్లై, లైటింగ్, గదుల నిర్మాణం, స్నానపు గదులు ఇతర సౌకర్యాలు, ప్రజల కొరకు సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్మశాన వాటిక ఆధునికీకరణ కు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని, దీనికి దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి తోచిన సహాయం చేయాలని కోరారు. ఈ స్మశాన వాటికను ఆధునికీకరణ చేసినట్లయితే, సుల్తానాబాద్ పూసాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని, మా లయన్స్ క్లబ్ తరఫున వైకుంఠ రథాన్ని సమకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కో ఆర్డినేటర్ జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంకన్న, కోశాధికారి పూసాల సాంబమూర్తి, ఎర్రబెల్లి సుదీర్ రావు, కోడూరి సతీష్, నరేందర్, హర్ష, తమ్మన వేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప దేవాలయంలో మాలాధారణలు



*చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):*

చొప్పదండి పట్టణ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర మణికంఠ ఆలయంలో అయ్యప్ప భక్తులకు మాలాధారణలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా నేడు కరీంనగర్, చొప్పదండి కి చెందిన పలువురు భక్తులు అయ్యప్ప స్వామి దీక్షలను ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ చరణాచార్యులు చే మాలధారణ తీసుకోవడం జరిగిందన్నారు. మాలాధారణ వేసుకునే భక్తులందరికి ఈ సంవత్సరం నుండి అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షులు ఎలిగేటి రాములు, బత్తిని ప్రశాంత్, భక్తులు పాల్గొన్నారు.

## రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షునిగా హరీష్



*చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):*

రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వన్నారం గ్రామానికి చెందిన జవ్వాజి హరీష్ ని నియమిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో మండలంలో పార్టీ పటిష్టతకు అందరినీ కలుపుకుంటూ కార్యక్రమాలు చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

## గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు సర్కారు అండ: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



*చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):*

గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సందరగిరి రమేష్ కుటుంబానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రూ. 5 లక్షల పరిహారం ప్రొసీడింగ్ పత్రం అందజేశారు. రమేష్ అబుదబిలో పనిచేస్తూ గుండెపోటుతో అక్కడే మృతి చెందాడు. వీరిది నిరుపేద కుటుంబం కావడం, ఆస్తిపాస్తులు లేకపోవడం తో భార్య, ఇద్దరు పిల్లలు దిక్కులేని వారు అయ్యారు. దీంతో స్థానిక నాయకులు వీరి కుటుంబ పరిస్థితిని ఎమ్మెల్యే సత్యం దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రూ. 5లక్షల పరిహారం మంజూరు చేయించారు. కరీంనగర్ లోని ఆయన నివాసంలో మంజూరి పత్రాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లి, అనివార్య కారణాలతో అక్కడే మృతి చెందిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఎన్నారై పాలసీని అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కాగా ఆపదలో ఉన్న తమ కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుమల్ల మనోహర్, దొమకొండ మహేష్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, మ్యాక వినోద్, సురేష్, కార్తిక్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్**



*కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజాజ్యోతి)*

విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్రప్రభుత్వం సకాలంలో విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇ బ్బందులువి దుర్కొంటున్నార న్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదనే నెపంతో, విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇచ్చేందుకు అనేక కళాశాలలు నిరాకరిస్తున్నాయన్నారు. సర్టిఫికెట్లు కళాశాలలో ఇవ్వని కారణంగా పై చదువులు చదువుకోలేని పరిస్థితుల్లో అనేకమంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతున్న రాష్ట్రప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదల లో అలసత్వం ప్రదర్శిస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని , లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్, వ్యాసరచన పోటీలు



*చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):*

స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారి దీక్షితులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్, వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ రాతితో నిప్పును రాచేసిన ఆదిమకాలం నుండి నింగిలోకి రాకెట్లు పంపిస్తున్న నేటి ఆధునిక యుగం వరకు సైన్స్ మానవ జీవితాన్ని అనునిత్యం ప్రభావితం చేస్తూనే ఉందన్నారు. నాటి చక్రం రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తే, నేటి సెల్ ఫోన్ అరచేతిలో ప్రపంచాన్ని ఆవిష్కరిస్తుందన్నారు. సైన్స్ లో ప్రయోగాలు మానవ జీవితాన్ని మరింత సౌకర్యవంతంగా చేస్తుందన్నారు. కావున విద్యార్థులు విద్యలో ప్రయోగాలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. చెకుముకి టాలెంట్ టెస్టులో విజేతగా జెడ్పి హెచ్ఎస్ ఆర్నకొండ టీం, రినవేబుల్ ఎనర్జీ రిసోర్సెస్ అంశంపై వ్యాసరచనలో డి. శ్రీరుతిక్ (జడ్.పి.హెచ్.ఎస్ బాయ్స్ చొప్పదండి), కే.సాత్విక్ (వీణాధి హై స్కూల్), కే. సాహిత్య (యుపిఎస్ రేవెల్లి)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచారు.

## అంగన్వాడి పిల్లలకు యూనిఫాంల అందజేత




*చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):*

చొప్పదండి లోని రాంనగర్ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు కౌన్సిలర్ జ్యోతి రామకృష్ణ యూనిఫామ్స్ అందజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యత గురించి వివరించారు. పోషకార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య మహిళా ప్రోగ్రామును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మల్లీశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాట్నపెల్లి లో డయాబెటిస్ శిబిరం



**చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**

చొప్పదండి మండలం కాట్నపల్లిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం డయాబెటిస్ శిబిరం నిర్వహించారు. 105 మందికి షుగర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా 25 మందికి డయాబెటిస్ నిర్ధారణ జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రోగ్రాం చైర్మన్ ఇప్ప శ్రీనివాసరెడ్డి, క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, కార్యదర్శి రాజేష్ పవార్, గాజంగి రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

### బిజెపి కార్యవర్గ సభ్యులు సురేష్



**గోదావరిఖని, నవంబర్ 27, (ప్రజాజ్యోతి)**

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుట్టముక్కల సురేష్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో పార్టీ క్రియాశీల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. 110 క్రియాశీల సభ్యత్వం నమోదు చేసిన 100 మంది ముఖ్యమైన కార్యకర్తలు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి క్రియాశీల కార్యకర్తల ఫామ్స్ సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామగుండం అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ఆత్యంత బలంగా ఉందని, రానున్న గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలని, సమిష్టిగా పనిచేసే పార్టీ జెండాను ఎగరవేయాలని సూచించారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ తిరుగుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాజీపేట శివాజీ, స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమవారపు లావణ్య, బిజెపి నాయకులు పెద్దపల్లి రవీందర్, దాసరి శ్రీనివాస్, ముకిరి రాజు, సుల్వ లక్ష్మీనర్సయ్య, మహవాది రామన్న, జనగామ శివరామ కృష్ణ, గోపగాని నవీన్ గౌడ్, ఆకుల శశికుమార్, జి.మంజుల, వసంత, లక్ష్మి, గంద్ర స్వరూప, పాలకుర్తి మల్లేష్, బూడిద రమేష్, సురేష్, చుక్కల రాములు, లింగం నాయక్ పాల్గొన్నారు.

## బీమా ఏజెంట్ కు ఘన సన్మానం



**సుల్తానాబాద్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి)**

పెద్దపల్లి జీవిత బీమా సంస్థ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఏజెంట్ల సమావేశంలో రూ.లు 2,29,750/- నూతన ప్రీమియం సంస్థకు చెల్లించి అత్యంత ప్రతిభ కనబరిచిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన జీవిత భీమా సంస్థ ఏజెంట్ అమిరిశెట్టి తిరుపతిని బ్రాంచ్ మేనేజర్ బి.ప్రేమ్ సాగర్ రెడ్డి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ డి అచ్యుతరావు, డెవలప్మెంట్ ఆఫీసర్ ఓ.అభిషేక్, ఏజెంట్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల పాలిట శాపంగా మారుతున్న మధ్యాహ్న భోజన పథకం

### –ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్

**హుజురాబాద్, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**

తెలంగాణ వ్యాప్తంగా మధ్యాహ్న భోజనంతో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని, విద్యార్థుల పాలిట మధ్యాహ్న భోజనం శాపంగా మారుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గడిచిన వారం రోజుల నుంచి గురుకులాలతో పాటు మధ్యాహ్న భోజనం తో చాలామంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని



అన్నారు. రెండు రోజుల క్రితం జమ్మికుంట కస్తూరిబా పాఠశాలలో 10 తరగతి చదువుతున్న నిత్యశ్రీ అనే విద్యార్థిని పాఠశాల నిర్లక్ష్యంతోనే మరణించిందని, ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ఆయన అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కో విద్యార్థిపై లక్ష ఇరవై ఐదు వేలు వెచ్చించి వారికి నాణ్యమైన విద్యతో పాటు భోజన సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైన ప్రభుత్వాన్నికూడా హైకోర్టు మొట్టికాయలు వేసిన మార్పు రావడంలేదని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు ఎక్కువ శాతం దళితులు, బీసీలు ఉంటారని ప్రభుత్వంపై నమ్మకంతో విద్యార్థులను పాఠశాలలు చేర్పిస్తే ఇలా చేయడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. అనంతరం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కు మధ్యాహ్న భోజనం సరిగా లేదని చూపించమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలపై నివేదిక తీసుకొని వెంటనే నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్, నాయకులు కొలిపాక శ్రీనివాస్, చింత శ్రీనివాస్ ఉన్నారు.

# ఫీజు రియంబర్స్మెంట్ నిధులకు విడుదలకు కృషి





### ఐటిఐ పూర్తి చేసుకున్న విద్యార్థులకు నేరుగా పాలిటెక్నిక్ అనుమతించాలి

### ప్రైవేటు ఉద్యోగులకు హెల్త్ కార్డుల జారీకి కృషి చేస్తా..

### గజ్వేల్ పట్టణంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 27 (ప్రజాజ్యోతి)**

రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ నిధుల విడుదలకై కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో పలువురు ఉపాధ్యాయులను, ,పట్టభద్రులను కలిసి రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ, నిరుద్యోగ ప్రైవేటు యాజమాన్యాల సమస్యలు సమస్య లు తెలిసిన వ్యక్తిగా విద్యా రంగ సంస్థల నుండి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి మండలికి పంపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సేవలతో పాటు మినిమం బేసిక్ శాలరీ అమలకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఐటిఐ మొదటి సంవత్సరం పూర్తిచేయనుకున్న విద్యార్థులను నేరుగా రెండవ సంవత్సరంలోకి పోలిటెక్నిక్ లో అనుమతివ్వాలనే డిమాండ్ ఉందని, ఐటిఐ విద్యార్థులకు (సి బి టి) కంప్యూటర్ బేస్ డ్ టెస్ట్ బదులు (పి పి టి) పెన్ పేపర్ టెస్ట్ కు అనుమర్తించాలని డిమాండ్ ఉంది వారి సమస్యలు పరిష్కరించుకోడానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన సకాలంలో పెంచేందుకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. పట్టభద్రులకు మోసటగా నిలవాలని సంకల్పంతో రానున్న పొట్టపతులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. తెలంగాణ విద్యారంగంలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తూ తెలంగాణ విద్యా రంగాన్ని అగ్రగముగా నిలిపానని ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు తన సంస్థలో పనిచేస్తున్న వేలాది మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆంధ్ర కార్పొరేట్ కళాశాలలకు దీటు ఐఐటి లో అద్భుత ఫలితాలు సాధించాలని గుర్తు చేశారు. కొన్ని లక్షల మంది విద్యార్థులను ఇంజనీర్లుగా డాక్టర్లుగా తీర్చిదిద్దామని ఉద్యోగ నిరుద్యోగ పట్టబద్రుల సమస్యల పట్ల అవగాహన ఉన్న విద్యావంతుడైన తనను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ కోరారు. తాను ఎమ్మెల్సీగా గెలిస్తే వచ్చే ప్రభుత్వ వేతనాన్ని నిరుపేద విద్యార్థులు, ఉద్యోగుల అవసరాల కోసం ఒక నిధి ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి విచ్చిస్తానని వెల్లడించారు. నియోజకవర్గంలోని ప్రతి మండలంలో లైబ్రరీలు స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య నిర్మూలనకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. 317 జీవో ద్వారా వివిధ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు వారి వారి స్థానికతను బట్టి సొంత జిల్లాలకు బదిలీ చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

## టాలెంట్ టెస్టులో వీణాదరి విద్యార్థుల ప్రతిభ

**చొప్పదండి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో బుధవారం రోజున జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో వీణాదరి విద్యార్థులు ప్రతిభ చాటారు. పదవ తరగతి విద్యార్థిని, జి సాహితి, 9వ తరగతి విద్యార్థి ఎం. మనితేజలు మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి, జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. అలాగే వ్యాసరచన పోటీలో 9వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ పుష్పగుచ్ఛముతో అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# విజయ సంకల్ప మహా పాదయాత్రకు తరలిన తెలంగాణ ఉద్యమకారులు

**కరీంనగర్ నుండి వేములవాడ కి పాదయాత్ర**

**జమ్మికుంట, నవంబర్27, ప్రజాజ్యోతి:**

వేములవాడ మహాశివునికి తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరాలని మొక్కులు తీర్చే తీర్చుటకు తెలంగాణ ఉద్యమకారులు బుధవారం తలపెట్టిన విజయ సంకల్ప మహా పాదయాత్రకు హుజురాబాద్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలంగాణ ఉద్యమకారులు తరలివెళ్ళమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి, యువత రాష్ట్ర కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర కరీంనగర్ నుండి వేములవాడకు ప్రారంభించమని తెలిపారు.. రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ యాత్ర జరుగుతుందని తెలిపారు.. ఈ పాద యాత్రతో కరీంనగర్ రోడ్లన్నీ ఉద్యమ



కారులతో నిండిపోయాయి..కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఉద్యమకారులను హక్కును చేర్చుకొని 250 గజాల స్థలాన్ని ఇవ్వడం కోసం ముందుకు వచ్చిందని,నాడు ఉద్యమంలో విద్యార్థుల పాత్ర మరువలేనిదని సబ్బండ వర్గాల ప్రజలు ఏకతాటి మీదకి వచ్చి జై తెలంగాణ అనే నినాదంతో ఉద్యమాన్ని ఉవ్వెత్తున నడిపారని యావత్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే చాటి చెప్పిన ఘనత ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డదని అన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యమకారులపై అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం చిన్న చూపు చూసిందని, ఉద్యమకారుల జీవితాలను సైతం పణంగా పెట్టారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పునాదిరాళ్లుగా ఉన్నటువంటి ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు.ఎంతోమంది తమ ప్రాణాలను,కుటుంబాలను వదిలి తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారని గతాన్ని గుర్తు చేసారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు ఓరుగంటి ఆనంద్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కోకన్వీనర్ అన్నం ప్రవీణ్ ,నియోజకవర్గం అధ్యక్షులు ఊకంటి మల్లాచారి, సంపత్, వేణుగోపాల్, మల్లేష్, మూడేళ్ల కుమారస్వామి, రాజబాబు , నీల నాగరాజు ,అక్కపల్లి నవీన్,సతీష్, అఫ్జల్ ,జిల్లా వ్యాప్తంగా 1000మందికి పైగా ఉద్యమకారులు పాల్గొన్నారు...

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**– ఉచిత కంటి శస్త్ర చికిత్సకు 150 మంది తరలింపు**



**హుజూరాబాద్, నవంబర్ 27, ప్రజాజ్యోతి:**

హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లి గ్రామంలో శంకర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సింగపూర్ కు చెందిన జయన్న ఫౌండేషన్ సరిత జైపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించగా ప్రజల నుండి విశేష స్పందన లభించింది. సుమారు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి చుక్కల మందులు ఉచితంగా అందజేశారు. కంటిలో శుక్లాలు కలిగి ఉన్న చిన్నచిన్న కురుపులు గడ్డలు కలిగి ఉన్నవారికి, శస్త్ర చికిత్స అవసరమైన వారిని 150మందిని ఎంపిక చేసి వారందరిని రెండు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాదులో కంటి ఆసుపత్రికి తరలించారు. గుడిపాటి సరిత వాహనాల ముందు కొబ్బరికాయ కొట్టి వాహన ర్యాలీని ప్రారంభించారు. వారందరికీ జైయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని, వారికి భోజనసదుపాయాలు కూడా కల్పించడం జరిగిందని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకుడు గుడిపాటి సరిత – జైపాల్ రెడ్డి వివరించారు. త్వరలో హుజురాబాద్ మండలంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే మహత్తర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జయపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకొని చీకటి మయమైన బతుకులలో వెలుగులు నింపుకోవాలని జయపాల్ రెడ్డి సూచించారు.

# కోరుట్ల బస్తీ దవాఖానలో డాక్టర్ల కొరత

**డాక్టర్లను వెంటనే నియమించాలి**

**యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ డిమాండ్**

**కోరుట్ల , నవంబర్ 27, ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని బస్తీ దవాఖానలో డాక్టర్ల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి రోజూ దాదాపు డెబ్బై మంది రోగులు వైద్యం కోసం దవాఖానను ఆశ్రయిస్తున్నా, సరైన వైద్య సేవలు అందక నిరాశ చెందుతున్నారు. ఈ సమస్యలపై యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్. స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్. ముస్లిం సంచార తెగల రాష్ట్ర సలహాదారులు. మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ. ప్రస్తుతం దవాఖానలో కేవలం ఒక స్టాఫ్ నర్స్, ఒక సపోర్టింగ్ నర్స్



మాత్రమే అందుబాటులో ఉండటంతో రోగులకు అవసరమైన సేవలు అందడం కష్టమవుతోంది. బస్తీ దవాఖానలో చిన్నారులకు అవసరమైన మందులు, టానికులు అందుబాటులో లేకపోవడం, దగ్గు, జలుబు వంటి సాధారణ వ్యాధులకు సరైన వైద్యం అందక, చిన్నారుల ఆరోగ్యం తీవ్రంగా ప్రభావితమవుతోంది. వైద్య సౌకర్యాల లేమితో పాటు మందుల కొరత కూడా ప్రధాన సమస్యగా మారింది. "ప్రభుత్వం బస్తీ దవాఖానలకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. డాక్టర్లను వెంటనే నియమించి, మందులను అందుబాటులో ఉంచకపోతే, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి భారీ నిరసన చేపడతాం," అని హెచ్చరించారు. మహమ్మద్ ముజాహిద్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ, "ప్రజల ఆరోగ్య హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత. ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పిల్లల కోసం అవసరమైన టానికులు, మందులను అందుబాటులో ఉంచాలి. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి," అని డిమాండ్ చేశారు. ఈ సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి తక్షణ చర్యలు తీసుకుంటుందని ప్రజలు ఆశతో ఉన్నారు. "బస్తీ దవాఖాన ప్రజల ఆరోగ్యానికి కీలకం. దీని పనితీరును మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాలి," అని మహమ్మద్ ముజాహిద్ స్పష్టం చేశారు. సమస్యను సత్వరమే పరిష్కరించి బస్తీ దవాఖాన సేవలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.

## పట్టా భూములు ఇవ్వం... తేల్చి చెప్పిన రైతులు

**– తాహసీల్దార్ ను వెనుకకు పంపిన రైతులు**



**రామగిరి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధి మేడిపల్లి శివారులోని పట్టా భూములను ఇవ్వమని రైతులు తేల్చిచెప్పారు. ఇండస్ట్రియల్ పార్క్ కొరకు బుధవారం రామగిరి మండల తాహసీల్దార్ బొర్రాపు రామచందర్ రావు తన సిబ్బందితో సర్వే చేసేందుకు రాగ రైతులు వెనుకకు పంపించారు. మేడిపల్లి శివారులో 178.22 ఎకరాల పట్టా / అసైన్ ల్యాండ్ ను తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించగా, సర్వే కొరకు వచ్చిన తాసిల్దార్ను గ్రామ రైతుల అడ్డుకున్నారు. ఇండస్ట్రియల్ ఏర్పాటు కొరకు రైతులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాతనే భూముల సర్వే కొరకు రావాలని విజ్ఞప్తి చేశారు. దీంతో చేసేదేమి లేక తాసిల్దార్, సిబ్బంది వెనక్కు వెళ్లారు.

# గురుకుల పాఠశాలలో ఎంక్వయిరీ ఆఫీసర్స్

**రాయికల్, నవంబర్27, ప్రజాజ్యోతి**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో నేడు ఎంక్వయిరీ చేయడం జరిగింది. పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు కొన్ని అంశాలను జిల్లా కలెక్టర్ కి కంప్లైంట్ చేయగా.. సంబంధిత ఎంక్వయిరీ ఆఫీసర్ అడిషనల్ డిఆర్డీవో మధుసుదనన్ మధ్యాహ్నం వేళలో తనిఖీ చేశారు.. తల్లి దండ్రులు కంప్లైంట్ ప్రకారం పలు అంశాలపై వారి ఎంక్వాయిరీ చేశారు.. పిల్లలకు అందించే ఫుడ్ పైన, మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించడం లేదని, సాయంత్ర సమయంలో స్నాక్స్ గా స్ప్రౌట్స్ అందించడం లేదని, టాయిలెట్స్ సానిటేషన్ సరిగ్గా లేదని... వీటి అంశాలపై ఎంక్వయిరి





ఆఫీసర్ విచారించగా.. భోజనంలో నాణ్యత లేదని, కిచెన్ లో కూడా కొన్ని పాడైన కూరగాయలు ఉండడం గమనించారు... చికెన్ కర్రీ కూడా సరిగా చేయడం లేదని ఆఫీసర్ పాఠశాల సిబ్బంది పై మండిపడ్డారు... ప్రభుత్వం ఇస్తున్న అన్ని రకాలుగా మీరు ఉపయోగించండి.. నాణ్యత లోపం ఉంటే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు... పాఠశాల విద్యార్థులతో కలిసి వారు పాఠశాల యొక్క పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు... పాఠశాల సిబ్బంది ఎలాంటి ఇబ్బందులను పిల్లలకు తీసుకురావడానికి వీలు లేదని చెప్పారు.. ఇలాంటి ఎంక్వయిరీ ఎప్పుడైనా రావచ్చు... కాబట్టి మీరు మీ సిబ్బంది ఖచ్చితంగా ప్రభుత్వం చేపట్టిన విధంగా నడిపించాలని కోరారు... ఆఫీసర్ లు మధ్యాహ్నం వేలలో పాఠశాలను సందర్శించడం తో వారు కూడా పిల్లలతో భోజనం చేశారు.. భోజనం అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి భోజనం వారికి పెట్టొద్దు... భోజనంలో మార్పులు చేయండి అని సిబ్బందికి కోరారు... పిల్లలకు గుడ్లు సరిగ్గా అందించండి... అలాగే పాఠశాల యొక్క స్టాక్ బుక్ లు మరియు RO వాటర్ ని కూడా గమనించారు... ఇట్టి కార్యక్రమంలో అడిషినల్ డీ ఆర్ డీ వో మధు సుధన్ ఎంక్వయిరీ ఆఫీసర్ గా తనికీ చేశారు.. వారి తో పాటు అసిస్టెంట్ మేనేజర్ విజిలెన్స్ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రెడ్డి ఐక్యవేదిక సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ తిరుపతి రెడ్డికి ఘన సన్మానం



**చిగురుమామిడి, నవంబర్ 27 (ప్రజాజ్యోతి )**

హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డిని చిగురుమామిడి రెడ్డి సంఘం మండల అధ్యక్షుడు కాటం సంపత్ రెడ్డి,రెడ్డి ఐక్యవేదిక సంగం గౌరవ అధ్యక్షులు వంటకాల సంపత్ రెడ్డిల ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషిచేసిన కంది తిరుపతి రెడ్డికి రావడం హర్షనీయమని,చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో పాల్గొని రెడ్డి సంఘ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు సంపత్ రెడ్డిలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఐక్యవేదిక ఉపాధ్యక్షులు సంధి రాజిరెడ్డి, జంగా రాజిరెడ్డి, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, శ్యామకూర సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్జీ వన్ లో వృత్తి విద్య శిక్షణ తరగతులు ప్రారంభం



**గోదావరిఖని, నవంబర్ 27, (ప్రజాజ్యోతి )**

సింగరేణి ఆర్జీవన్ లో విద్య శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.బుధవారం గోదావరిఖనిలో జరిగిన కార్యక్రమానికి ఆర్జీవన్ సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం టైలరింగ్,మగ్గంవర్క్స్,బ్యూటీషియన్,ఫ్యాషన్ డిజైనింగ్ తదితర 15 వృత్తి విద్య కోర్సులలో శిక్షణ కేంద్రాలను అర్జీవన్ జీఎం లలిత కుమార్ ప్రారంభించారు. అనంతరం గత ఏడాది శిక్షణ పొంది పరీక్షలు ఉత్తీర్ణులైన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. సందర్భంగా అనిత మాట్లాడుతూ ప్రస్తుత సమాజానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ కాళ్ళ పై తాము నిలబడేందుకు వృత్తివిద్యా కోర్సులు ఉపయోగపడతాయన్నారు.వివిధ ఫ్యాషన్ తో కూడిన డిజైన్లు తీసుకొనుటకు ఖర్చుకు వెనుకాడటం లేదని,కుట్లు అల్లికలు,మగ్గం వర్క్స్,బ్యూటిషియన్ వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.మార్కెట్ కు అనుగుణంగా వివిధ శిక్షణలు పొందాలని వీటిని ప్రతి ఒక్కరు శ్రద్ధతో మెళకువలు నేర్చుకొని ప్రావీణ్యం సాధించాలని,సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని స్వయం ఉపాధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి,డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,సియంవో ఐఎ ప్రతినిధి శ్రావణ్ కుమార్,యస్ ఓటు జియం గోపాల్ సింగ్, డీజీమ్, పర్సనల్ డి.కిరణ్ బాబు, హన్మంతరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సేవా సెక్రటరీ శిరీష సేవా జాయింట్ సెక్రటరీ భీనా సింగ్,లేడీస్ క్లబ్ సెక్రటరీ చిలుక లక్ష్మి,సభ్యులు రశ్మి సింగ్,కళ్యాణి,సేవా కోఆర్డినేటర్ మేడి తిరుపతి పాల్గొన్నారు.

# 24 గంటలు వినియోగదారులకు అందుబాటులో పెట్రోల్ పంపు

**రైతుల సంక్షేమమే సహకార సంఘం లక్ష్యం..**

**గునుకులపల్లె పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్సవంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకట రమణారెడ్డి..**

**చిగురుమామిడి, నవంబర్ 27, (ప్రజాజ్యోతి )**



రైతులకు,వినియోగదారులకు 24గంటలు అందుబాటులో ఉంచడమే లక్ష్యంగా గునుకులపల్లెలో బిపిసిఎల్ పెట్రోల్,డీజిల్ పంపును పున:ప్రారంభోత్సవం చేసినట్లు చిగురుమామిడి సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి తెలిపారు.బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గునుకులపల్లెలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్,డీజిల్ పంపును కరీంనగర్ సిఎస్ సేల్స్ మేనేజర్ శరణ్ జిత్, పాలకవర్గ సభ్యులతో కలిసి చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి పున:ప్రారంభించారు.ఈసందర్భంగా చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరముల నుండి పెట్రోల్ పంపు మూసివేయబడిందని, మూసివేసిన పెట్రోల్ పంపును తిరిగి ప్రారంభించడం రైతులకు శుభపరిణామమని వారు పేర్కొన్నారు.బిపిసిఎల్ పెట్రోల్,పంపును కన్స్యూమర్ నుండి రిటైల్ అవుట్లెట్ కమర్షియల్ గా మార్చడం జరిగిందని రమణారెడ్డి చెప్పారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా సహకార సంఘం నిరంతరంపనిచేస్తుందని,సహకారసంఘం అభివృద్ధికి పరస్పర సహకారం తప్పనిసరి అని పేర్కొన్నారు.ఈ పెట్రోల్ పంపును ప్రైవేటు పంపులకు దీటుగా వినియోదారులకు,రైతులకు 24గంటలు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసినట్టు చెప్పారు.ఈ అవకాశాన్ని రైతులు,ఈ ప్రాంత వినియోగదారులు సద్వినియోగం చేసుకొని సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని రమణారెడ్డి కోరారు.పెట్రోల్ పంపు పున:ప్రారంభోత్సవానికి సహకరించిన నాస్కాబ్ చైర్మన్, కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరు రవీందర్ రావుకు సింగిల్ విండో చైర్మన్ రమణారెడ్డి,పాలకవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకోల రాజయ్య,కూతురు రవీందర్ రెడ్డి,పోతరవేని శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, అందే స్వామి, పేరాల లక్ష్మి, మాచమల్ల లచ్చవ్వ, సింగిల్ విండో సీఈవో కాటం నరసయ్య,సంఘ సిబ్బంది,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకం

**గురుస్వామి శేషం నరసింహాచార్యుల ఆధ్వర్యంలో పూజలు**



**చిగురుమామిడి, నవంబర్ 27, (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ చిగురుమామిడి మండల పరిధిలోని సీతారాంపూర్ గ్రామంలో అయ్యప్ప మాల ధారణ స్వామి హనుమాడ్ల సతీష్ స్వామి పద్మ రెడ్డిల కుటుంబ సమేతంగా వారి స్వగృహంలో బుధవారం గణపతి పూజ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి పూజ అలాగే హరిహర పుత్ర అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహానికి పంచామృతభిషేకాలు పుష్పాభిషేకం,సహస్రనామార్చన చేశారు.ఈ పూజా కార్యక్రమానికి 33సంవత్సరాలు మాల స్వీకరించిన గురుస్వామి శేషం నరసింహాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారికి ప్రత్యేక పుష్ప అలంకరణతో పాటు పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించి వేదమంత్రోత్సరాల మధ్య గందాభిషేకం,చందనాభిషేకం, పన్నిరభిషేకం నిర్వహించి పడిపూజ వైభవంగా నిర్వహించారు.అనంతరం దీక్ష తీసుకున్న స్వాములకు బిక్ష ,తీర్థ ప్రసాదం వినియోగం చేశారు.ఈ పూజా కార్యక్రమంలో స్వాములు,గురుస్వాములు,రాకేష్ స్వామి,బొల్లి శ్రీనివాస్ స్వామి, పెసరి సంతోష్,బొల్లి మహేందర్,స్వామి బాలయ్య స్వామి,నాగరాజు స్వామి,అభిలాష్ స్వామి పొన్నం రాజశేఖర్ రెడ్డి స్వామి, భాస్కర్ రెడ్డి స్వామి, నరేష్ రెడ్డి స్వామి, తిరుపతి రెడ్డి స్వామి, రవీందర్ రెడ్డి స్వామి, మహేందర్ రెడ్డి స్వామి, లక్ష్మారెడ్డి స్వామి, శ్రీనివాస్ రెడ్డి స్వామి తదితరులు అయ్యప్ప స్వాములు తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో దొంగతనం

**పంచలోహ విగ్రహాలు,బంగారం,వెండి చోరీ**




**కరీంనగర్ క్రైం, నవంబర్ 27, ప్రజాజ్యోతి**

కరీంనగర్ కోతిరాంపూర్ లోని శివాంజనేయ వీధిలో గల హనుమాన్ దేవాలయంలో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది.దొంగలు గుడి తాళం పగలగొట్టి పంచలోహ విగ్రహాలను,బంగారం వెండిని ఎత్తుకెళ్లారు.వన్ టౌన్ సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం గుడి పూజరి రామకరాజేశ్వరశర్మ బుధవారం ఉదయం ఐదున్నర గంటలకు గుడి ప్రధానద్వారం తెరిచి చూడగా తాళం పగలగొట్టి ఉన్నది,లోపలకి వెళ్లి చూడగా రాముడు,లక్ష్మణుడు,సీతాదేవి,ఆంజనేయ స్వామి పంచలోహ విగ్రహాలతో పాటు రూ.70 వేల విలువచేసే బంగారు,వెండి ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారు,పూజారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# ఫోర్జరీ ఆధార్ కార్డుతో భూమి రిజిస్ట్రేషన్

**నిందితున్ని అరెస్టు పోలీసులు**

**కరీంనగర్ క్రైం, నవంబర్ 27, ప్రజాజ్యోతి,**




కరీంనగర్ లో నకిలీ ఆధార్ కార్డుతో భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని ఆ భూమిని అమ్ముకున్న వ్యక్తిని బుధవారం కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు, కరీంనగర్ రూరల్ సిఐ ప్రదీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన సామిండ్ల పద్మప్రియకు బొమ్మకల్ గ్రామ శివారులో 6 గంటల స్థలం ఉంది, ఆమె చనిపోయిన అనంతరం తప్పుడు ఓటర్ ఐడి కార్డుతో గుర్తు తెలియనీ మహిళను సామిండ్ల పద్మప్రియ గా చూపిస్తూ ఆరు గంటల భూమిని కరీంనగర్ లోని మారుతి నగర్ కు చెందిన పుట్టపాక శ్రీనివాస్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ తర్వాత ఇతరులకు అమ్మాడు,భూమిని తప్పుడు ఆధార్ వివరాలతో మరొకరు డాక్యుమెంట్ చేసుకున్న ఉదంతం బయటపడడంతో పుట్టపాక శ్రీనివాస్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిఐ తెలిపారు.

# సీఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి

**కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య**

**కరీంనగర్ క్రైం, నవంబర్ 27,ప్రజాజ్యోతి,**




ప్రభుత్వం తీసుకొచ్చిన సీఈఐఆర్ పోర్టల్ ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ సీసీఎస్ ఏసీపీ కాశయ్య తెలిపారు,సెల్ ఫోన్ లు పోగొట్టుకున్న 162 మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధితులకు బుధవారం సీసీఎస్ ఏసీపీ కాశయ్య అందజేశారు,సెల్ ఫోన్లు చోరీకి గురైతే వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకుంటే సులభంగా దొరుకుతాయని తెలిపారు.ఈ మొబైల్ ఫోన్ లలో గత సంవత్సరం నుండి ఈ నెల వరకు కోల్పోయిన మొబైల్ ఫోన్ లు ఉండడం గమనార్హం అన్నారు. ఇప్పటివరకు కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా పోగొట్టుకున్న 1206 మంది మొబైల్ ఫోన్ లను గుర్తించి బాధ్యులకు అప్పంగించటం జరిగిందని తెలిపారు, ఈ కార్యక్రమం లో సైబర్ క్రైమ్ సెల్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.